క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

రణస్థలం : మండలంలోని జె.ఆర్.పురం, రణస్థలం, రావాడ, కొండములగాం, బంటుపల్లి, సంచాం, కమ్మసిగడాం, అర్జునవలస తదితర పంచాయతీల్లో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రణస్థలం 33/11 కేవీ సబ్‌స్టేషన్ లైన్స్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు కత్తిరించడం వంటి పనుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని వైఎస్సార్ కూడలి వద్ద శుక్రవారం జీల్ ఫౌండేషన్, శ్రీకాకుళం న్యూబ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి జాడ సాయి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యూ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి మణికంఠ, శివ సంతోష్, గిరిప్రసాద్, సురేష్, భాస్కర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావు ప్రమాణ స్వీకారం నేడు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు (ధర్మకర్త)గా లుకలాపు గోవిందరావు శనివారం ఉదయం 9 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఈవో వి.హరిసూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 28న 11 మంది ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేయగా.. అనివార్య కారణాలతో గోవిందరావు హాజరుకాలేదు.

అంబేడ్కర్ చైతన్యరథం ప్రారంభం



చైతన్యరథాన్ని ప్రారంభిస్తున్న భీమ్‌కుమార్

శ్రీకాకుళం అర్బన్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.వి.ఎన్.బి.భీమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జీటీరోడ్‌లోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద అంబేడ్కర్ చైతన్య రథాన్ని పారంభించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎ.కోటి, జి.చంద్రశేఖర్, డి.మోహనరావు, ఎం.కిరణ్, టి.ముత్యాలరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూపాదేవిని ప్రభుత్వం ఆదుకుంటుంది



రూపాదేవిని సత్కరిస్తున్న నాయకులు

జి.సిగడాం: జాతీయ స్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు, రెండు వెండి పతకాలను సాధించిన జి.సిగడాం మండలం సంతవురిటి గ్రామానికి చెందిన పడాల రూపాదేవిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. సంతవురిటి గ్రామానికి వెళ్లి రూపాదేవిని సత్కరించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, సాకేటి నాగరాజు, వడిశ మహేశ్వరావు, చిత్తిరి మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బూరాడ వెంకటరమణ, బత్తుల సన్యాసిరావు, చందనాల రంగారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, మక్క సాయితేజ పాల్గొన్నారు.

ఉపాధి పనులతో వలసల నివారణ



పనులు ప్రారంభిస్తున్న నాగరాజు

జి.సిగడాం: ఉపాధి హామీ పథకం పనుల ద్వారా వలసలకు అడ్డుకట్ట వేయవచ్చని వాండ్రంగి సర్పంచ్ సాకేటి నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఏ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప ఆలయంలో విషు ఉత్సవం

శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం కేరళ సంప్రదాయ పండగ విషు నిర్వహిస్తున్నట్లు అర్చకులు శంకరనారాయణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరిస్తామని పేర్కొన్నారు.



లావేరు: పాతకుంకాంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం క్రైమ్ : అంబేడ్కర్ చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న సెబ్ జేడీ వి.ఎన్.మణికంఠ



శ్రీకాకుళం క్రైమ్ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాధిక



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు



ఎచ్చెర్ల క్యాంపస్: వర్సిటీలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న వీసీ నిమ్మ వెంకటరావు, రిజిస్ట్రార్ రాజేంద్రప్రసాద్

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

శ్రీకాకుళం పాతబస్టాండ్:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, జయంతిని పండగలా జరుపుకోవాలని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేడ్కర్ ఆడిటోరియంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ అందించిన సేవలను ప్రజాప్రతినిధులు, అధికారులు



బాపూజీ కళామందిర్‌లో జరిగిన జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ): అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ, బహుజన సంఘ నాయకులు

కొనియాడారు. అంతకుముందు అంబేడ్కర్ జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఎస్పీ జి.ఆర్.రాధిక, డీఆర్‌ఓ రాజేశ్వరి, ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి, జెడ్పీ సీఈఓ వెంకటరామన్, డీపీఓ రవికుమార్, డ్వామా పీడీ చిట్టిరాజు, సోషల్ వెల్ఫేర్ డీడీ ఆర్.గడ్డెమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.రామారావు, వివిధ దళిత సంఘాల నాయకులు కంఠ వేణు, కల్లేపల్లి రామగోపాల్, తైక్వాండో శ్రీను, మిస్కా కృష్ణయ్య, యజ్జల గురుమూర్తి, ఎస్.వి.రమణమాదిగ, బడియా కామరాజు, బోనెల రమేష్, బోసు మన్మధరావు, ఎస్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి..

లావేరు: బడుగు, బలహీన వర్గాలకు అంబేడ్కర్ ఆశాజ్యోతి వంటివారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. పాతకుంకాంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శటికం వెంకటరమణ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్ చాన్‌బాషా, ఎంపీటీసీ జనపాల బానోజీరావు, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.వి.వి.సత్యనారాయణ, ప్రొఫెసర్ దుప్పాడ పైడితల్లి, నాయకులు జరుగుళ్ల శంకరరావు, మాడుగుల మురళీధర్‌బాబా, డి.మురళీ, పుచ్చల దాము తదితరులు పాల్గొన్నారు.



అరసవల్లి: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ సీఈవో వెంకట్‌రామన్



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మోహన్‌రాజ్



శ్రీకాకుళం పాతబస్టాండ్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్



శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞానభవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రణస్థలం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సాయికుమార్



శ్రీకాకుళం అర్బన్:ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న డీపీటీవో విజయ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: బైరివానిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు



లావేరు: హైస్కూల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



జి.సిగడాం: మధుపాంలో మొక్కలు నాటుతున్న నాయకులు



అరసవల్లి: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యుత్ అధికారులు



శ్రీకాకుళం అర్బన్‌శాంతినగర్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న విజిలెన్స్ ఎస్పీ సురేష్‌బాబు



శ్రీకాకుళం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి



శ్రీకాకుళం అర్బన్: డీసీసీబీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జి.సిగడాం: సంతవురిటిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



శ్రీకాకుళం న్యూకాలనీ: అంబేడ్కర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న బీజేపీ నాయకులు



శ్రీకాకుళం పాతబస్టాండ్: బార్ అసోసియేషన్ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు



గార: ఆడవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

కోష్ట విద్యార్థికి అరుదైన గౌరవం

రణస్థలం: మండలంలోని కోష్ట విద్యార్థి పులుగుర్త శిరీషకు అరుదైన గౌరవం లభించింది. శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఇటీవల తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల్లో ఘన సన్మానం లభించింది. ఈ సందర్భంగా శిరీష తల్లిదండ్రులు పద్మప్రియ, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 48 గంటల పాటు నిర్వహించిన సాహిత్య, కళాకారుల ప్రతిభా ప్రదర్శనల్లో శిరీష అన్నమయ్య సంకీర్తనలు వినిపించి అతిథుల మన్ననలు పొందినట్లు తెలిపారు.

ప్రగతి పథంలో రాష్ట్రం



శ్రీకాకుళం రూరల్: పాత్రునివలసలో కరపత్రాలు అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటికి జగనన్న స్టిక్కర్ అతికిస్తున్న ఎం.వి.పద్మావతి



జి.సిగడాం: దవళపేటలో జగన్‌బాబుకే ఓటు వేసి గెలుపిస్తామంటున్న వృద్ధురాలు



లావేరు: వాల్లేపేటలో పథకాలు వివరిస్తున్న ఉప సర్పంచ్, సచివాలయ కన్వీనర్లు

శ్రీకాకుళం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం పాత్రునివలసలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాణాల గాంధీ, గణేస్, రావాడ రాము, సీర రమణ, చినబాబు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేదప్రజల కడుపు నిండాలంటే రాష్ట్రానికి జగనన్నే మళ్లీ సీఎంగా రావాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అన్నారు. శ్రీకాకుళం నగరంలో వతగవారి వీధిలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. కార్యక్రమంలో గుడియా చంద్రశేఖర్, మంగమ్మ, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో స్టిక్కర్లు అతికిస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి

జి.సిగడాం: దవళపేటలో సచివాలయం కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

లావేరు: వాల్లేపేటలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గుమడాం ఉప సర్పంచ్ దురగాసి దధర్మారావు, నాయకులు జగ్గురోతు తవిటినాయుడు, ముప్పిడి శ్రీరాములు, వాల్లే సూర్యనారాయణ, నాగం కనకరాజు, వాల్లే రమణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక అమరవీరులకు నివాళి



నివాళులు అర్పిస్తున్న అగ్నిమాపక అధికారి అశోక్

రణస్థలం: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అమరవీరుల సేవలను స్మరించుకోవాలని రణస్థలం అగ్నిమాపకశాఖాధికారి పైల అశోక్ అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అగ్నిమాపక అమరవీరులకు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. అగ్నిమాపక వారోత్సవాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఇడదాసుల యశ్వంత్, పిన్నింటి భానోజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

లావేరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు మంజూరవుతున్నాయని పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద, వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు అన్నారు. పెదలింగాలవలసలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.రమణ, ఎఫ్‌ఏ బి.సత్యం, నాయకులు వాల్లే పెదదాలినాయుడు, జగ్గురోతు రాము, గొర్లె సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు పరామర్శ

లావేరు: శ్రీకాకుళం తహసీల్దార్‌గా పనిచేస్తున్న నిడిగంట్ల వెంకటరావు తల్లి దుర్గమ్మ, భార్య పద్మజ ఈ నెల 11న ఒకే రోజున అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, కళింగ కోమట్ల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అంధవరపు సూరిబాబు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్‌లు శుక్రవారం లావేరు గ్రామానికి వెళ్లి తహసీల్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, లావేరు తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, వీఆర్‌ఓలు టి.లక్ష్మణరావు, చిన్న, బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వట్టి సత్యనారాయణ, వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ పైడి శ్రీనివాసరావు, లావేరు హైస్కూల్ పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు, కొత్తకోట మాజీ సర్పంచ్ శివాంగం నాగరాజు ఉన్నారు.



వెంకటరావును పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

తప్పుడు ప్రచారం తిప్పికొట్టాలి

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా అర్హులందరికీ పథకాలు అందజేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అయినా ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కేశవరావుపేట గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీల పేరుతో ఒక వర్గానికి, నచ్చిన వారికి మాత్రమే పథకాలు అందజేసేవారని, ప్రస్తుతం వర్గం, పార్టీ, కు లం, మతం భేదం లేకుండా అర్హులందరికీ పథకాలు వర్తింపజేస్తున్నట్లు వివరించారు. దేశానికి ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ నిలిచాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలిని రెడ్డి, ఎంపీడీవో కుమార్ పట్నాయక్, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, వెలుగు ఏపీఎం రామమూర్తి, ఉపాధి ఏపీవో శోభాదేవి, ప్రజా ప్రతి నిధులు, నాయకులు పైడి భాస్కరరావు, జరుగుళ్ల శంకరరావు, మూగి శ్రీరాములు, సనపల నారాయణరావు, కె.వి.వి.సత్యనారాయణ, బల్లాడ జనార్దనరెడ్డి, బోర సాయిరాం రెడ్డి, కొత్తకోట సూర్యారావు, పైడి నర్సింగరావు, గురుగుబెల్లి అనురాధ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



దివ్యాంగుడి పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్